జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు శ్రీ ప్రకాష్ విద్యార్థులు

విశాలాంధ్ర - పాయకరావుపేట : నెల్లూరు లోని అక్షర విద్యాలయంలో జరిగిన సిబిఎస్ఈ క్లస్టర్ -7 అథ్లెటిక్స్ పోటీల్లో శ్రీ ప్రకాష్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక య్యారు. అండర్ -19 విభాగంలో ఆదిత్య కుమార్ జావలిన్ త్రో పోటీల్లో, 400 మీటర్ల పరుగు పోటీల్లో ఆదిత్యకుమార్, జయ సత్య , సునీల్ కుమార్, సత్య పవన్, దుర్గాప్రసాద్, 4ఐ 400 రిలే పరుగు పోటీలలో ఎం. కేశవ్ కుమార్ బంగారు పతకాలు సాధించారు. వీరు వారణాసిలోని అతులానంద్ కాన్వెంట్ స్కూల్ లో సెప్టెంబర్ 10 నుండి 13వ తేదీ వరకు జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. అలాగే అండర్ -19 బాలుర విభాగంలో 100 మీటర్ల పరుగు పోటీలో జయ సత్య కుమార్, అండర్-14 బాలుర విభాగంలో 600 మీటర్ల పరుగు పందెంలో ఎం. కేశవ్ కుమార్, ఈసన్ లాంగ్ జంప్ పోటీలో కాంస్య పతకాలు గెలుచుకున్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్యా సంస్థల అధినేత సీ హెచ్.వి.కె. నరసింహారావు, సం యుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్, ప్రిన్సిపల్ మూర్తి, వైస్ ప్రిన్సిపల్ అపర్ణ, కోచ్‌లు చిన్నా శ్రీరామాంజనేయులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అభినందించారు.

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

నర్సీపట్నం కౌన్సిలర్ చింతకాయల రాజేష్

విశాలాంధ్ర, గొలుగొండ: ఓటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సంక్షేమం సాధ్య పడుతుందని నర్సీపట్నం కౌన్సిలర్ చింత కాయల రాజేష్ అన్నారు. శు క్రవారం మండలంలో చోద్యం జంక్షన్ నుండి హైస్కూల్ వరకు రూ. 60 లక్షలతో నిర్మించే సిసిరోడ్డు నిర్మాణానికి భూ మి పూజ చేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ చోద్యం సర్పంచ్ ఆధ పరెడ్డి గోపాలకృష్ణ కృషితో స్పీకర్ చింత కా యల అయ్యన్న పాత్రుడు నాబార్డ్ ప్రాజెక్టు స్పెషల్ కాంపౌండ్ ద్వారా ఈ నిధులను మంజూరు చేయిం చా రని తెలిపారు. దీంతో వివిధ గ్రామాల ప్రజలు ఇబ్బందులు రాకపోకలు సాగించే సమయంలో ఇబ్బం దులు ఎదుర్కొనే వారిని నేటితో ఆ సమస్య పూర్తిగా తొలగపోనందుని ఆయన తెలిపారు ఈ కార్యక్ర మంలో మండల తెలు గుదేశం పార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు పార్టీ సీనియర్ నాయకులు చిటికెల సాంబమూర్తి నర్సీపట్నం మున్సిపల్ కౌన్సిలర్ ధనమిరెడ్డి మధు చోద్యం మాజీ సర్పంచ్ ఆధపరెడ్డి ప్రభాకర్ చోద్యం గ్రామ టిడిపి అధ్యక్షుడు అడిగర్ల స్వామినాయుడు దేవాడ శేషు చెన్నారెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

జనసేన నేత తోట నగేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -పాయకరావుపేట : జనసేన నా యకులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ జన్మదిన వేడుకలు పాయ కరావుపేట బృందావనంలో ఆయన స్వగృహం వద్ద ఘనంగా జరుపు కున్నారు. తోట నగేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి వివిధ పార్టీల నాయకులు తరలివచ్చారు. శాలువాలు, పూలదండలతో నగేష్ ను ఘనంగా సన్మా నించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నగేష్ జన్మదిన సందర్భంగా పాయక రావుపేటలోని సమ త సిడి ప్రాజెక్ట్ కు నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. అలాగే పాయకరావుపేట పం చాయితీ పారిశుద్ధ్య సిబ్బందికి ఆదికవి నన్నయ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ముర్రు ముత్యాల నాయుడు చేతుల మీదుగా దుస్తులు పంపిణీ చేశారు. దళిత నాయకుడు ఇంజరపు సూరిబాబు ఆధ్వర్యంలో తోట నగేష్ ను పూలదండలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా అభిమానులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, పలు సంఘాల ప్రతినిధుల సమక్షంలో తోట నగేష్ కేక్‌కట్ చేశారు.

సీజనల్ వ్యాధులపై ముందస్తు చర్యలు : సర్పంచ్ లోచల సుజాత

విశాలాంధ్ర, గొలుగొండ: మండలంలో మేజర్ పంచాయతీ ఏ.ఎల్.పురం గ్రా మంలో ప్రజలందరికీ సీజనల్ వ్యాధు లు ప్రబ లకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు సర్పంచ్ లోచల సుజాత కార్యదర్శి కే శ్రీనివా సరావు తెలిపారు. దీనిలో భాగంగా శుక్రవారం గ్రామం లో పలు వీధుల్లో దోమల మం దు పిచి కారి చేయించారు. ఈసందర్భంగా సర్పంచ్ లోచల సుజాత మాట్లాడు తూ ప్రజలందరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రం గా ఉంచుకోవాలని అలాంటప్పుడే వ్యాధులు దరి చేర కుండా ఆరోగ్యవంతంగా ఉంటారని ఆమె అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు

నేడే రాఖీ పౌర్ణమి

విశాలాంధ్ర,యలమంచిలి : రాఖీ పండగ పురస్కరించుకొని వ్యాపారులు వివిధ ఆకారాలతో పా టు సంగీతం పలికే రాఖీలను ఏర్పాటు చేశారు. వ్యాపారులు దేవుడు చిత్రాలతో కూడిన రాఖీలు ఏర్పాటు చేశారు. పలువురు వ్యాపారులు ఆధునిక పరికరాలను రాఖీపై ఫోటోలు ముద్రించి విక్రయించారు. రక్షాబంధన్ సంద ర్భంగా మహి ళలు పెద్ద ఎత్తున వచ్చి రక్షాబంధనలను కొనుగోలు చేశారు. చిన్నారులను ఆకర్షించే విధంగా వ్యాపా రులు రక్షాబంధన్ అందుబాటులో ఉండడంతో చిన్నారులు ఎగబడి కొనుగోలు చేశారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీదేవి వ్రతం

విశాలాంధ్ర,యలమంచిలి : శ్రావణమాసం రెం డవ శుక్రవారం కావడంతో ప్రతి ఇంట వర లక్ష్మీదేవి వ్ర తం భక్తులు భక్తిశ్రద్ధలతో ఆచరించారు. ఈ సం దర్భం గా ఉదయం నుండి గడపకు పసుపు కుం కుమ పూసి మామిడి తోరణాలు కట్టి వరలక్ష్మి దేవికి గడప లోకి ఆహ్వానించి వ్రతాలు ఆచరించి, ముత్తయి దువులను పిలిచి తాంబూలాలు అందజేసి ఆశీర్వచ నాలు పొందారు. ఈశ్రావణ మాసంలో మండలంలో కృష్ణా పురం గ్రామంలో వెలసిన శ్రీ వరలక్ష్మి దేవి దేవాల యంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని వ్రతాలు, కుం కుమ పూజలు ఆచరించారు.

ప్రతి పేదవాడికి సంక్షేమ పథకం- అదే కూటమి సర్కారు లక్ష్యం

పెంటకోట విజయ్

విశాలాంధ్ర -మునగపాక :ప్రతి పేదవాడికి సంక్షేమ పథకం... అదే కూటమి సర్కారు లక్ష్యమని జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆడారి మంజు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పెంటకోట విజయ్ అన్నారు.మండలంలో చెర్లోపాలెం గ్రామంలో 'సుపరిపాలనలో తొలి అడుగు- ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ లో భాగంగా ప్రతీ హామీని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేసే విధంగా కృ షి చేస్తు న్నారని అన్నారు. 3వేల రూపాయలు ఉన్న ఎన్టీఆర్ భరోసా ఫించన్ 4 వేల రూపాయలకు పెంచారని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పేదవాడికి కంటిమీద కునుకులేకుండా చేసిన ల్యాండ్ టైటలింగ్ చట్టాన్ని రద్దు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మం జు, రామగిరి గ్రామ శాఖ అధ్యక్షులు పల్లా రమేష్,మడకపాలెం గ్రామ టీడీపీ నాయకులు సన్యాసినా యు డు,నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీశ్రీశ్రీ దేవితల్లి అమ్మవారి ఆలయానికి విరాళం

విశాలాంధ్ర -మునగపాక: మండలంలో ఉమ్మలాడ గ్రామం లో శ్రీశ్రీశ్రీ దేవితల్లి అమ్మవారి ఆలయ పునః ప్రారంభో త్సవం సందర్భంగా జరుగుతున్న వేడుకల్లో భాగం గా శుక్రవారం అమ్మవారిని జనసేన నాయకులు మొల్లేటి ఆనంద్ దర్శించుకో వడం జరిగింది. అలాగే ఆలయ అభివృద్ధి కొరకు కీర్తిశేషులు మొల్లేటి గంగు నాయు డు జ్ఞాపకార్థం కుమారులు మొల్లేటి ఆనంద్,భాస్కర్ రూ. 25వేల116లు ఆలయ కమిటీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ అధ్యక్షులు మొల్లేటి నారాయణరావు, వైస్ చైర్మన్ పల్లె అప్పలరాజు,ఆలయ కమిటీ చైర్మన్ పల్లె అప్పలనాయుడు,జనసేన నాయకులు పల్లె సుధాకర్, కర్రోతి వాసు పాల్గొన్నారు.

రహదారి భద్రత పై ప్రత్యేక డ్రైవ్‌లు : ఎస్పీ తుహిన్ సిన్హా

విశాలాంధ్ర, అనకాపల్లి: రహదారి ప్రమాదాలను తగ్గించి, ప్రజల ప్రా ణాలు రక్షించాలనే లక్ష్యంతో ఈ నెలలో ప్రతి వారం ఒక ప్రత్యేక అంశంపై రహదారి భద్రత డ్రైవ్‌లు నిర్వహిం చనున్నట్టు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు డ్రంకన్ డ్రైవ్, అతి వేగం (ఓవర్‌స్పీడ్), హెల్మెట్ ధరించకపోవడం, ప్రమాద ప్రదేశాలు (బ్లాక్ స్పాట్స్) వద్ద నిబంధనల అమలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నామని ఎస్పీ తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపే వారిపైకఠినంగా కేసులు నమోదు, నిబంధనలకు విరుద్ధంగా అతి వేగంతో వాహనం నడిపి ఇతరులకు ప్రమాదం కలిగించే వారిపై కఠిన చర్యలు,హెల్మెట్ ధరించకపోతే చలానా విధింపు, అలాగే హెల్మెట్ ప్రయోజనాలపై ప్రజల్లో అవగా హన , ప్రమాదాలు తరచుగా జరిగే బ్లాక్ స్పాట్స్ వద్ద హెచ్చరిక బోర్డు లు, స్పీడ్ బ్రేకర్లు, రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సంబంధిత విభాగాలతో సమన్వయం చేసి లైటింగ్ సౌకర్యాలు, ఇం జినీరింగ్ మార్పులు, మధ్య విభజనలో అక్రమ మార్గాల మూసి వేత, మొక్కల తొలగింపు వంటి చర్యలు తీసుకుం టా మని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎస్ఐ నుండి పైస్థాయి పోలీస్ అధికారులు ప్రతిరోజు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి, నమోదు చేసిన కేసుల వివరాలను జిల్లా కేంద్రానికి పంపించాలనిఆగస్టు నెలలో ప్రతి వారం ఒక అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టి క్రమబద్ధమైన అమలు జరగాలని ఆయన తెలిపారు.

ప్రభుత్వ పథకాలపై మత్స్యకారులకు అవగాహన సమావేశం

విశాలాంధ్ర , అచ్యుతాపురం : మండలంలో మత్స్యకారు గ్రామమైన పూడిమడక గ్రామ సచివాలయంలో జాతీయ మత్స్య కార సంఘం ఆధ్వర్యంలో మత్స్యశాఖ అధికారులతో మత్స్యకారులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలపై , మత్స్యకారుల సమస్యలపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు . జాతీయ మత్స్య కారుల సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మోస అప్పలరాజు ముఖ్యఅతిథిగా హాజరైన ఈ సమావేశంలో డిఎఫ్ వో విజయ నాఫ్ సభ్యులు అడిగిన ప్రశ్నలకు అవగాహన కల్పించారు . సముద్ర వేటలో మత్స్యకారుడు గల్లంతయితే త్రీ మాన్ కమిటీ ద్వారా మూడు నెలల కాలవ్యవధిలోనే డెత్ సర్టిఫికెట్ వచ్చి మత్స్యకారులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు . అలాగే ఫిష్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ గూర్చి , వేట నిషేధ టైంలో వచ్చే మత్స్యకార భరోసా రాక మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలుపై చర్చించారు . పూడిమడక గ్రామ సమీపంలో ఉన్న కంపెనీల నుంచి వచ్చే సిఎస్ ఆర్ నిధులను మత్స్యకార గ్రామాలకు ఉపయోగపడేలా కమీషనర్ కు లేఖ రాస్తామన్నారు . డీజిల్ బంకు వినియోగంపై పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు . కొత్తగా తయారుచేసిన తెప్పలు రిజిస్ట్రేషన్ పై ఆఫీసర్లు మత్స్య కారులకు అందుబాటులో ఉండాలని డిఎఫ్ వో దృష్టికి నాఫ్ సభ్యులు తీసుకువెళ్లారు . ఎన్ డిఎఫ్ బి రిజిస్టర్ ప్లాట్ ఫారం సర్టిఫికెట్లు కోసం , ప్రధానమంత్రి మత్స్య సంపాద యోజన పథకంపై , మత్స్యకార కిసాన్ కార్డులు , వేట సమయంలో రక్షణగా లైఫ్ జాకెట్లు ధరించడంవల్ల ఉపయోగం గురించి అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో ఎఫ్డిఓ రవితేజ , నాఫ్ రాష్ట్ర ఉపాధ్య క్షులు వాసుపల్లి అప్పారావు, నాఫ్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఓరుపుల జై శంకర్ పూడిమడక జనసేన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేరుగు ప్రవీణ్ కుమార్ , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మైలపల్లి జగ్గారావు , నాఫ్ ఉత్తరాంధ్రా ఇన్చార్జ్ వి కోర్లయ్య , కె చిట్టమ్మ , ఎ అప్పలరాజు , డి గోపి , నాఫ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

దేవీపురంలో 3వ శ్రావణ శుక్రవారం పూజలు

విశాలాంధ్ర- సబ్బవరం: మండ లంలోని దేవిపురంలో శ్రీ సహస్రాక్షి రాజరాజేశ్వరి దేవి పీఠంలో శ్రావణ మాసం మూడో శుక్రవారం పురస్కరించుకొని శ్రీ మేరు ప్రాంగణంలో ఈశాన్య దిశలో కొలువైవున్న మహాలక్ష్మి అమ్మవారి కి గురుమాత అన్నపూర్ణమ్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. 3వ శుక్రవారం సందర్భంగా ఇళ్ళలో పూజలు చేసు కొని, అమ్మవారి ఆశీస్సుల కోసం వచ్చి మహాలక్ష్మి అమ్మవారికి ఆనందంగా స్వహస్తాలతో క్షీరాభిషేకం చేసుకొని తదనంతరం అష్టోత్తర శత నామాలతో కుంకుమార్చన జరుపుకున్నారు.తదుపరి ముగ్గురు అమ్మల ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రజత కవచ వరలక్ష్మి అమ్మవారికి ఆహుతులైన భక్తులు, అష్టోత్తర శతనామావళి అర్చన, కుంకుమపూజ స్వహస్తాలతో చేసుకున్నారు. గురుపుత్రిక లు శ్రీ మతి కందర్ప రమ, మర్తి రాధ గార్లు అహుతులందరికి వరలక్ష్మి వ్రత కథ వివ రిం చి కుంకుమ పూజలు చేయించారు. అలాగే శ్రీ విద్యారణ్య సంపు టిత శ్రీసూక్త హెూమం నిర్వహించారు.ఏర్పాట్లను కందర్ప ప్రభాకర్, వాలం టీర్లు పర్యవేక్షించారు.

సెప్టెంబర్ 5న లా వర్సిటీ స్నాతకోత్సవం

విశాలాంధ్ర. సబ్బవరం : మండలంలోని స్థాని క దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యా లయం 8వ, 9వ 10వ, 11వ మరియు 12వ స్నాతకోత్సవం సెప్టెంబర్ 5న నిర్వహిం చనున్నట్లు ఉపకు లపతి ప్రొఫెసర్ డి. సూర్యప్రకాశరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వ విద్యా లయంలో ఆయా సంవత్సరాలలో లాకోర్సు పూర్తి చేసిన అభ్యర్థులందరు కూడా స్నాతకొత్సవంలో డిగ్రీలు అందుకునేందుకు ఈ నెల 23 లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు యూనివర్సిటీ వెబ్ సైట్ ను సంప్రదిం చవచ్చునన్నారు.

సీఎం పర్యటనకు ముందు తాటిపర్తిలో ఏఎస్ఎల్ కార్యక్రమం

ఎస్పీ తుహిన్ సిన్హా

విశాలాంధ్ర, .మాడుగుల : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 9న పాడేరు లో జరగబోయే ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొంటున్న సందర్భంగా వి.మాడుగుల మండలం, తాటిపర్తి గ్రామంలో ముఖ్యమంత్రి పర్యటనకు అవసరమైన ప్రత్యామ్నాయ భద్రతా ఏర్పాట్లు చేపట్టడానికి అనకాపల్లి జిల్లా పోలీసులు పటిష్టమైన ప్రణాళికను రూపొందించా రు.భద్రతా చర్యల భాగంగా, సోమవారం ఏఎస్ఎల్ కార్యక్రమం నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, నర్సీప ట్నం ఆర్డీవో వి.వి. రమణ పాల్గొని ముఖ్యమంత్రి పర్యటన కు సంబంధించిన హెలిప్యాడ్ ప్రదే శం, కీలక ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ హెలి ప్యాడ్ వద్ద తగిన భద్రతా ఏర్పాట్లు, అగ్నిమాపక సదుపా యాలు, బారికేడింగ్, వైద్య సేవలు, రూట్ మ్యాప్ లభ్యత, ట్రాఫిక్ నియంత్రణ, జనసమూహ నియంత్రణ వంటి అంశాలపై సంబం ధిత అధికారులకు అవసరమైన సూచనలు ఇచ్చారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఉపయోగించే అన్ని ప్రత్యేక భద్రతా ప్రాంతాలను సమగ్రంగా పరిశీలించారు. అనకాపల్లి జిల్లా పోలీసులు అన్ని స్థాయిల్లో సమన్వయంతో పనిచేస్తూ, ఫైర్ సర్వీసులు, ఆరోగ్య సేవలు, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, పోలీస్ బందోబస్తు, డ్రోన్ మానిటరింగ్, వీఐపీ మువ్మెంట్స్ వంటి విభాగాల్లో ఎటువంటి లోటు లేకుండా ముం దస్తు ప్రణాళికలను అమలు చేస్తున్నారు. కార్యక్ర మంలో అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, అడ్వాన్స్ సెక్యూ రి టీ లైసెన్ ఆఫీసర్ ఆర్.పి.ఎల్.శాంతి కు మార్, డీఎస్పీలు శ్రీమతి ఎం.శ్రావణి, పి.నాగే శ్వ రరావు, ఆర్ అండ్ బి ఇ.ఇ, ఫైర్ ఆఫీసర్, ఎమ్మా ర్వో, ఎం పీడీవో, ఎస్.బి సీఐ బాల సూర్యారావు, కె.కోట పాడు సీఐ పైడిపునాయుడు, వి.మాడుగుల ఎస్సై నారాయణరావు తదితర అధికారులు పాల్గొ న్నా రు.తరువాత, తాటిపర్తి గ్రామానికి సమీపంలో ఏర్పాటు చేస్తున్న ప్రత్యామ్నాయ హెలిప్యాడ్, రహ దారి మార్గాలు, ఇతర ముఖ్య ప్రదేశాలను అధికా రులు పరిశీలించారు. సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని ఆయా శాఖల అధికారులకు జిల్లా ఎస్పీ సూచించారు.

17వ రోజు చేరిన జి.కోడూరు రైతుల నిరాహార దీక్ష

అల్లూరి సీతారామరాజు విగ్రహానికి తమ గోడును చెప్పుకుంటూ నిరసన

విశాలాంధ్ర, నర్సీపట్నం: మాకవరపాలెం మండలం జి.కోడూరు క్వారీ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక దళితులు, పేదలు చేపట్టిన నిరాహార దీక్ష ఈ రోజుతో 17వ రోజుకు చేరుకుంది. అయి నప్పటికీ అధికారులు ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నార ని దళిత నిరుపేద రైతులు ఆరోపిస్తున్నారు. ఈ ఉద్యమానికి మద్దతు గా కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (సీపీఐ) మాకవరపాలెం మండ ల సెక్రెటరీ తాతబ్బాయి నేతృత్వంలో పార్టీ నాయకులు నిరాహార దీక్షకు మద్దతు ప్రకటిస్తూ, క్వారీ రద్దు అయ్యే వరకు ఉద్యమాన్ని ఆప వద్దని పిలుపు నిచ్చారు. "పోలీసులు ఎన్ని అడ్డంకులు సృష్టించి నా, అధికారులు ఎంత నిర్లక్ష్యం చేసినా, మనం ధైర్యంగా ముందుకు సాగాలి. అందరం కలిసి పని చేస్తే, క్వారీని రద్దు చేయించగలమని ఆయన ఉద్యమకారులను ఉత్తేజపరిచారు. అనంతరం ప్రజా సంఘా లు,రైతులు మరియు తమ భూము లను కాపాడుకోవడానికి మరియు మైనింగ్ మాఫి యా దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఆర్‌డి ఓ కార్యాలయం నుండి శ్రీ కన్య కూడలి మీదుగా అల్లూరి సీతారామ రాజు విగ్రహం వరకు ర్యాలీగా చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు అ ల్లూరి సీతారామరాజు విగ్రహం వద్దకు చేరు కొని, తమ గోడును వ్యక్తం చేస్తూ ధర్నా చేపట్టా రు. రైతులు తమ వినతి పత్రంలో అల్లూరి సీతారా మ రాజు గిరిజనుల హక్కుల కోసం, అణగారిన ప్రజ ల విముక్తి కోసం బ్రిటిష్ బానిస సంకెళ్లకు వ్యతి రేకంగా పోరాడి ప్రాణాలను అర్పించిన వీరోచిత చరిత్రను గుర్తు చేశారు.అయితే నేడు ఆయన పేరును వాడుకొని కొందరు మైనింగ్ మాఫియా ద్వారా దళితుల భూములను క్వారీ పేరుతో దోచుకుంటున్నారని, రైతుల జీవనాధా రాన్ని నాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అల్లూరి సీతారామరాజు పేరుతో విగ్రహాలు ఏర్పాటు చేసి, పేద ప్రజల ఆర్థిక మూలాలను దోచుకుంటున్న వారిని అల్లూరి కలలోకి వెళ్లి,హెచ్చ రించి, బుద్ధి చెప్పాలని,మా దళిత భూములను కాపాడుకోవడానికి, మైనింగ్ మాఫియాను అరికట్టడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు తమ వినతి పత్రంలో విగ్రహం ముందు తమ గోడును విన్నవించు కోవడం జరి గింది. అధికారులు మరియు కూట మి ప్రభుత్వం తమ బాధను,నిరాహార దీక్షకు స్పందించడం లేదని, అందుకే ఇలా అల్లూరి విగ్రహానికి వినూత్నం గా తమ కష్టాన్ని చెప్పుకొ న్నామని ఈ సందర్భం గా రైతులు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆల్ ఇండియా బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొట్టా నాగరాజు, కాంగ్రెస్ నాయకులు బత్తు రమణ, వైసీపీ నాయకులు మట్ల చంటిబాబు, సీపీ ఎం నాయకులు చిరంజీవి, రైతులు అప్పారా వు, పెంటయ్య, కళ్యాణ్, లోవరాజు,వంశీ, పెద్ద లు, మహి ళలు మరియు పిల్లలు పెద్ద పాల్గొన్నారు

సింగంపల్లి వెంకటరావుకు గౌరవ డాక్టరేట్ ప్రధానం

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని సబ్బవరం మేజర్ పంచాయతీ,జోడిగుళ్ళ గ్రామానికి చెందిన శ్రీశ్రీశ్రీ బంగారు తల్లి సేవా సమితి వ్యవస్థాపకులు, సిం గంపల్లి వెంకటరావుకీ అమెరికా డే స్ప్రింగ్ దెయో లాజికల్ యూనివర్సిటీ టెక్సస్‌లో గౌరవ డాక్టరెట్ ప్రధానం చేసినట్లు ఆయన తెలిపారు. రక్తం అందక ఏ ఒక్క రూ మరణించకూడదనే గొప్ప ఆశ యం తో వెంక టరావు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి ఎందరో ప్రాణాలు కాపాడుతున్నారు. అయన చేస్తున్న సేవలను గుర్తించి, డే స్ప్రింగ్ దెయోలాజికల్ యూ ని వర్సిటీ టెక్సస్‌లో గౌరవ డాక్టరెట్‌కు ఎంపిక చేసి, హైదరాబాద్, అబిడ్స్ సూర్య లాక్ కాంప్లెక్స్ లో సింగంపల్లి వెంకటరావు కు డాక్టరేట్ ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రతిని ధులు గాడ్స్ సన్ హెూలీ స్పిరిట్ అకాడమీ చైర్మన్ డాక్టర్ వర ప్రసాద్, వైస్ చైర్మన్ డాక్టర్ అబ్దుల్ రహిమాన్, ప్రెసిడెంట్ మరియకు మార్, వైస్ ప్రెసిడెంట్ ఇశ్రాయిల్, నగరం లో ప్రముఖులతో పాటుగా జబర్దస్త్ అప్పారావు పాల్గొన్నారు.

గాయపడిన బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే సోదరులు

విశాలాంధ్ర – సబ్బవరం: మండలంలోని జీవీఎంసీ పరిధి 88వ వార్డు నంగినారపాడు ఆజనగిరి కి చెందిన జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఇందల వెంకటరమణ కుమారుడు ఇటీవల బైక్ యాక్సిడెంట్‌కి గురై గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న పెం దుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సోదరులు పంచకర్ల వెంకటేశ్వరరావు అజనగిరి ఇందల వెంకటరమణ నివాసానికి వెళ్లి బాధితున్ని పరామర్శించారు. అలాగే టెక్కలిపాలెం పంచాయితీ నాయనమ్మ పాలెం గ్రామానికి చెందిన జనసైనికుడు గవర నాయుడు బాబు ఇటీవల యాక్సిడెంట్ లో గాయపడిన విషయం తెలుసుకొని ఎమ్మెల్యే సోదరులు పంచకర్ల వెంకటేశ్వరరావు ఆయన ఇంటికి వెళ్లి గాయపడిన బాధితుడుని పరామర్శించారు. ఈకార్యక్రమంలో కూటమి నాయకులు బలిరెడ్డి అప్పారావు, ఇందల వెంకట రమణ, సాలాపు వెంకటేశ్వరరావు, కర్రి కనకరాజు, దొడ్డి సూర్య ప్రకాశ రావు, పల్లా రమణ, సింగంపల్లి శ్రీనివాసరావు, మంగరాజు, కూట మి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

విశాలాంధ్ర -పరవాడ : మండలంలోని వాడ చీ పురుపల్లి పంచాయ తీ పరిధి పోలిరెడ్డి పాలెం గ్రామంలో ఎన్టీపీసీ సిఎస్‌ఆర్ నిధులు రూ.5 లక్షలతో తల పెట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులను గ్రామ స ర్పంచ్ శివలంక లక్ష్మిశుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి ఎన్టిపిసి చేస్తున్న సహకారానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు, కూటమి నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.